రూ.100 కోట్లతో ఆడుదాం ఆంధ్ర

విశాలాంధ్ర - జగ్గంపేట : క్రీడాకారులను ప్రోత్సహించేందుకు 100 కోట్ల రూపాయల బడ్జెట్‌తో ప్రభుత్వం ఆడుదాం ఆంధ్రా క్రీడా సంబరాన్ని ఏర్పాటు చేసిందని కాకినాడ జిల్లా జెసియస్ కో ఆర్డినేటర్ ఒమ్మి రఘురామ్ అన్నారు. జగ్గంపేట పంచాయతీ కార్యాలయంలో ఉప సర్పంచ్ బందారు రాజా అధ్యక్షతన శుక్రవారం ఆడుదాం ఆంధ్రా కార్యక్రమంపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా రఘురామ్ మాట్లాడుతూ 12 కోట్ల ప్రైజ్ మనీతో క్రీడా టోర్నమెంట్లను ప్రభుత్వం ఏర్పాటు చేసిందన్నారు. దేశంలో ఏ రాష్ట్రంలోనూ ఇటువంటి కార్యక్రమం చేపట్టలేదన్నారు. ప్రస్తుతం యువతలో ఫిజికల్ ఫిట్నెస్ సరిగా ఉండటం లేదన్నారు. బందారు రాజా మాట్లాడుతూ వాలంటీర్లు బాధ్యతగా పనిచేసి, జగ్గంపేట క్రీడాకారులు జిల్లా రాష్ట్ర స్థాయిలో ప్రతిభ కనపరిచి ఊరుకు మంచి పేరు తేవాల న్నారు. ఈ కార్యక్రమంలో గణేషుబాబు, వార్డు మెంబర్ చిట్టిమాని సత్యనారాయణ, సచివాలయ సిబ్బంది, వలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

చిన్నారి వైద్యానికి ఆర్థిక సహాయం

విశాలాంధ్ర - ఆలమూరు : ఆలమూరు మండలంలోని చొప్పెల్ల గ్రామానికి చెందిన విఆర్ఏగా పనిచేస్తున్న రొక్కాల దొరబాబుకు చెందిన మూడు నెలల కుమారుడుకి పేగులో రంధ్రం ఏర్పడటంతో శస్త్రచికిత్స నిమిత్తం సుమారు 4 లక్షల రూపాయలు ఖర్చవుతుందని డాక్టర్లు వెల్లడించారు. ఈ మేరకు సోషల్ మీడియా ద్వారా వచ్చిన వార్త కథనాలను చూసి చలించిన గుమ్మిలేరు గ్రామ సర్పంచ్ గుణ్ణం రాంబాబు శుక్రవారం వారి కుటుంబ సభ్యులకు కొంత మొత్తంలో ఆర్థిక సహాయాన్ని అందజేశారు. చిన్నారి వైద్యం నిమిత్తం దాతలు ఎవరైనా ముందుకు వచ్చి సహాయం చేయాలని తల్లిదండ్రులు కోరారు.

సానా సతీష్ బాబు ఫౌండేషన్ ఉచిత వైద్య శిబిరం

విశాలాంధ్ర - కాకినాడ : సానా సతీష్ బాబు ఫౌండేషన్ ఆధ్వర్యంలో కాకినాడ జిల్లాలో చేపట్టిన ఉచిత వైద్య శిబిరానికి ప్రజల నుంచి అనూహ్య స్పందన లభిస్తోంది. కొత్తపల్లి మండలంలోని ఉప్పాడ గ్రామంలో వైద్య శిబిరాన్ని శనివారం నిర్వహించారు. అందులో భాగంగా ప్రజలకు రుసుము లేకుండా బీపీ, షుగర్ పరీక్షలు చేసి వారి ఆరోగ్య స్థితిని పరిశీలించారు. ఆహార నియమాలు పాటించడం, ప్రతిరోజూ వ్యాయామం, ప్రాణాయామం చేయడం ఆరోగ్యానికి మేలు చేస్తాయని వైద్యులు ప్రజలకు తెలిపారు. ఆరోగ్య పరిరక్షణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై సూచ నలు చేశారు. ప్రజలంతా ఆరోగ్యానికి ప్రాధాన్యం ఇస్తూ చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని కోరారు. ఈ సందర్భంగా సానా సతీష్ బాబు ఫౌండేషన్ ప్రతినిధులు మాట్లాడుతూ కాకినాడ జిల్లా ప్రజల ఆరోగ్య పరిరక్షణ కోసం ఫౌండేషన్ తరపున జిల్లా వ్యాప్తంగా ఉచిత వైద్య శిబిరాలను నిర్వహిస్తున్నామన్నారు. ప్రజలు అవకా శాన్ని సద్వినియోగం చేసుకోవాలని విన్నవించారు. ఈ కార్యక్రమంలో జాగర్లపేట వార్డు మెంబర్ కోవిరి పోలేరు నాగరాజు, మల్లి అన్నవరం ఫౌండేషన్ ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

ఆడుదాం ఆంధ్ర క్రీడా కిట్లు పంపిణీ

విశాలాంధ్ర - ఆలమూరు : ఆలమూరు మండలంలో ఆడుదాం ఆంధ్ర పేరుతో క్రికెట్, టెన్నిస్, వాలీబాల్, ఖోఖో, ఇతర గేమ్స్‌కు సంబంధించిన కిట్లను శుక్రవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో కే.జాన్ లింకన్ ఆధ్వర్యంలో ఎంపీపీ తోరాటి లక్ష్మణరావు, వైసీపీ మండల కన్వీనర్ తమ్మన శ్రీనివాస్, ఏఎంసీ చైర్మన్ ఎనమదల నాగేశ్వరరావు చేతుల మీదుగా పంచాయతీ కార్యదర్శులకు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 15 సంవత్సరాలకు పైబడిన వారందరినీ క్రీడల్లో భాగస్వామ్యం చేయడం ద్వారా శారీరక, మానసిక దృఢత్వం సాధించడం, సంతోషాన్ని పంచుకోవడం సాధ్యమవుతుందన్నారు. క్రీడా సంస్కృతిని విస్తృతం చేసే దిశగా జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వం అడుగులు వేస్తోందన్నారు. అందు కోసం ప్రభుత్వం గ్రామీణ స్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకు వివిధ దశల్లో క్రీడా పోటీలు నిర్వహిస్తుందఅన్నారు. ఈ నెల 15 నుంచి జరిగే ఆటల పోటీల్లో మండల స్థాయిలో అందరూ పాల్గొని నియోజకవర్గ స్థాయిలో, జిల్లా స్థాయిలో, రాష్ట్ర స్థాయిలో పాల్గొనాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఏవో రామ స్వరూప్, ఏపీఎం ధనరాజు, పంచాయతీ కార్యదర్శులు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

రాబోయే ఎన్నికల్లో టీడీపీ విజయం ఖాయం

విశాలాంధ్ర - అనపర్తి : రాబోయే ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ విజయం సాధించడం ఖాయమని రాష్ట్ర టిడిపి ఉపాధ్యక్షులు నల్లమిల్లి రామకృష్ణారెడ్డి అన్నారు. శుక్రవారం నల్లమిల్లి రామకృష్ణారెడ్డి స్వగ్రామం రామవరంలో మహాశక్తి ప్రచార కార్యక్రమంలో భాగంగా నల్లమిల్లి ఆధ్వర్యంలో నియోజకవర్గ తెలుగు మహిళలు ఇంటింటికి వెళ్లి పార్టీ అధికారంలోకి వస్తే అమలు చేసే పథకాలను వివరించారు. గ్రామంలో మహిళలు అడుగడుగునా నల్లమిల్లి రామకృష్ణారెడ్డికి హారతులతో ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా నల్లమిల్లి మాట్లాడుతూ మహాశక్తి పథకాల ద్వారా ప్రతి మహిళకు కలిగే లబ్దిని తెలుగు మహిళలు వివరిస్తుంటే ప్రజల నుండి అనూహ్యమైన స్పందన లభిస్తుందని అన్నారు. రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో టిడిపికి ఓటు వేసి గెలిపించాలని నల్లమిల్లి రామకృష్ణారెడ్డి, తెలుగు మహిళలు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గం తెలుగు మహిళా అధ్యక్షురాలు సూర్యకుమారి, ఉపాధ్యక్షురాలు సిరసపల్లి లక్ష్మి, సుభాషిణి, మల్లీశ్వరి, సత్య గౌరి, ధర్మాసుల లక్ష్మి, చిన్నమ్మ, గౌతమి, సత్యవతి తదితరులు పాల్గొన్నారు.

కొవ్వూరు మార్కెట్ కమిటీ చైర్మన్‌గా విజయలక్ష్మి

విశాలాంధ్ర-కొవ్వూరు : మార్కెట్ కమిటీ నూతన కార్యవర్గాన్ని నియమిస్తూ ఉత్తర్వులు విడుదల అయ్యాయి. ఏఎంసీ కొత్త చైర్మన్ పదవి తోగమ్మి సర్పంచ్ ఉప్పులూరి విజయలక్ష్మిని ప్రభుత్వం నియమించింది. వైస్ చైర్మన్ గా తాళ్లపూడి మండలానికి చెందిన సీనియర్ నాయకులు కొలిశెట్టి నాగేశ్వర రావును నియమిస్తూ ఉత్తర్వులు విడుదల అయ్యాయి.

పీఆర్ చట్టాలపై మరింత అవగాహన అవసరం

విశాలాంధ్ర - పెద్దాపురం : పంచాయతీ రాజ్ చట్టాలపై పంచాయతీ, సచివాలయ కార్యదర్శులకు మరింత అవగాహన ఎంతో అవసరమని పెద్దాపురం ఎంపీడీఓ బి.అశోక్ కుమార్ అన్నారు. పంచాయతీరాజ్ చట్టాలు, కార్యదర్శుల విధులు, నిర్వహణ అంశాలపై శుక్రవారం స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో పంచాయతీ, సచివాలయ కార్యదర్శులకు ఒక్కరోజు శిక్షణా తరగతులు నిర్వహించారు. ఈ సందర్భంగా మండల విస్తరణాధికారి కె రాజశేఖర్ అధ్యక్షతన జరిగిన శిక్షణా తరగతుల్లో ఎంపీడీఓ అశోక్ కుమార్ మాట్లాడుతూ పంచాయతీల్లో పీఆర్ చట్టాలను తూచా తప్పకుండా పాటించాల్సిన అవసరం ఉందన్నారు. ఈ చట్టాలపై సిబ్బంది మరింత అవగాహన పెంచుకోవాలన్నారు. అనంతరం ఈఓపీఆర్డి రాజశేఖర్ పీఆర్ చట్టాలపై మరింత అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో నక్కా మూర్తి, జ్యోతుల పద్మరాజు, ఈశ్వరరావు, వరసాలన శ్రీనివాస్, ఈశ్వరరావు, భార్గవ్, భారతి, కళ, శ్రీదేవి, సుఖాని, బషీర్, రమణ, తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థుల ఇంటర్న్‌షిప్‌కు చర్యలు

కలెక్టర్ డాక్టర్ కృతికాశుక్లా

విశాలాంధ్ర - కాకినాడ : జిల్లాలో ఉన్న డిగ్రీ, ఇంజనీరింగ్ ఫైనల్ ఇయర్ చదువుతున్న విద్యార్థులు ఆరు నెలల ఇంటర్న్ షిప్ పూర్తి చేసేందుకు విద్యార్థులను సంబంధిత ప్రభుత్వ శాఖలకు, ప్రైవేట్ సంస్థలకు కేటాయించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ కృతికాశుక్లా ఆదేశించారు. శుక్రవారం కలెక్టర్ కార్యాలయంలోని కోర్టు హాలులో స్కిల్ డెవలప్మెంట్ కార్యక్రమం పై వివిధ శాఖల అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో జల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో జేఎన్టీయూ, నన్నయ్య యూనివర్సిటీ పరిధిలో ఉన్న కళాశాలలో డిగ్రీ, ఇంజనీరింగ్ చదువుతున్న ఫైనల్ ఇయర్ విద్యార్థులకు జనవరి 2024 నుండి జూన్2024 వరకు ఆరు మాసాలు శిక్షణ పూర్తి చేసేందుకు వారి విద్యకు సంబంధించిన ప్రభుత్వ శాఖలకు, ప్రైవేట్ సంస్థలకు విద్యార్థులను కేటాయించాలని కలెక్టర్ ఆదేశించారు. ఏఏ కళాశాల విద్యార్థినిలను ఏ శాఖకు, ఏ సంస్థకు కేటాయించారో వాటి వివరాలను పూర్తి స్థాయిలో అందజేయాలని కలెక్టర్ సూచించారు. జిల్లాలో జేఎన్టీయూకు అనుబంధంగా ఉన్న కళాశాలలలో 6,338 మంది విద్యార్థులు, నన్నయ్య యూనివర్సిటీ పరిధిలో 9,054 మంది విద్యార్థులు మెత్తం 15, 392 మంది విద్యార్థులు ఇంటర్ షిప్ విజయవంతంగా పూర్తి చేసేందుకు 50 శాతం మంది ప్రభుత్వ సంస్థల లోనూ, 50 శాతం ప్రైవేట్ సంస్థల్లోనూ వారికి కేటాయించి సక్రమంగా ఇంటర్నెట్ షిప్ పూర్తి చేసే విధంగా చర్యలు చేపట్టాలని కలెక్టర్ ఆదేశించారు. వారు ఇంటర్న్ షిప్ చేసే సమయంలో అధికారులు పర్యవేక్షించాలని కలెక్టర్ సూచించారు. ఈ సమావేశంలో వికాస్ పీడీ కే లచ్చారావ్, స్కిల్ డెవలప్మెంట్ అధికారి, జిల్లా పరిషత్ సీఈవో వెంకటరమణారెడ్డి, డిఎం అండ్ హెచ్ఓ నరసింహ నాయక్, వ్యవసాయ శాఖ జెడి విజయ్ కుమార్, సాంఘిక సంక్షేమ శాఖ జెడి రమణమూర్తి, పశు సంవర్ధక శాఖ జెడి సూర్యప్రకాశరావు, సిపిఓ త్రినాథ్, ఐసి డిఎస్ పిడి ప్రవీణ, వివిధ శాఖల అధికారులు, వివిధ సంస్థల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

కార్మిక పోరాట యోధుడు కేవీ రాఘవులు

విశాలాంధ్ర - అమలాపురం : కెవి రాఘవులు 13వ వర్ధంతి సభ కెబి కృష్ణవేణి అధ్యక్షతన అంబేద్కర్ కోనసీమ జిల్లా అమలాపురంలో నిర్వహించారు. సభలో రాఘవులు ఉద్యమ వారసుడు, సిపిఐ అంబేద్కర్ కోనసీమ జిల్లా కార్యదరి సత్తిబాబు మాట్లాడుతూ లాల్ నీల్ ఏక్ హై అని ఏనాడో కోనసీమ పిక్కటిల్లేలా నినాదం వినిపించిన పోరాట యోధులు బీవీ రమణయ్య, కెవి రాఘవులు అని సత్తిబాబు ఈ సందర్భంగా గుర్తుచేశారు. నాటి ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లాలో సెంట్రల్ డెల్టా ప్రజల జీవన ప్రమాణాలు అంతంత మాత్రమేనని, అందునా పేదల సమస్యల్ని పరిష్కరించడానికి జెండాలు వేరైనా మార్క్సిజం అంబేద్కరిజం, లక్ష్యాలు ఒక్కటే నని భావించి ఐక్యతతో వ్యవసాయ కార్మిక ఉద్యమ పోరాట కార్యాచరణ నాటి భూస్వాములు వెన్ను వణికిందని గ్రామీణ పేదలకు తిండి, బట్టతో ఆత్మ గౌరవం తమమీద తమకు విశ్వాసం లభించాయని సత్తిబాబు పేర్కొన్నారు. కెవి రాఘవులు రవాణా రంగ కార్మికుల ప్రయోజనం కొరకు ఎనలేని కృషి చేశారని, ఎన్నో కుటుంబాలకు అన్నం పెట్టారని చాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షులు కల్వకొలను తాతాజీ పేర్కొ న్నారు. 19వ వార్డు మున్సిపల్ కౌన్సిలర్ చిక్కాల రాంబాబు, ఏఐటీయూసీ జిల్లా కన్వీనర్ వాసంశెట్టి సత్తిరాజు, మాజీ మున్సిపల్ కౌన్సిలర్ టిడిపి పట్టణ అధ్యక్షులు తిక్కిరెడ్డి నేతాజీ, ఏపీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ నిమ్మకాయల శ్రీనివాసరావు, ఏపీ రైతు సంఘం నాయకులు సింహాద్రి, ప్రసాదు నారాయణ, డాక్టర్ మధుర నరసింమూర్తి, ఏపీ పీఆర్‌టిడి రీజనల్ నాయకులు నంద్యాల రామచంద్రరావు, ఏపీ మహిళా సమైక్య జిల్లా అధ్యక్షురాలు రమణి, కామ్రేడ్ కేవి రాఘవులు మనుమరాలు కే సత్యవేణి, రేకపల్లి సోంబాబు, సిపిఐ మండల కార్యదర్శులు మోకా శ్రీనివాస రావు, కామిశెట్టి నాగబాబులు, జిల్లా నాయకులు నాగిరెడ్డి శివ ప్రసాద్, మాట్లాడి రాఘవలకి ఘన నివాళులర్పించారు. అనంతరం ఎన్టీయూ రాష్ట్ర నాయకులు దొరబాబు వందన సమర్పణతో సమావేశం ముగిసింది.

నేడే జాతీయ లోక్ అదాలత్

విశాలాంధ్ర -రాజమహేంద్రవరం :జాతీయ న్యాయసేవాధికార సంస్థ, ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ ఆదేశానుసారం తూర్పు గోదావరి జిల్లాలో ఈ దిగువ తెలుపబడిన అన్ని కోర్టులలో శనివారం జాతీయ లోక్ అదాలత్ నిర్వహించనున్నట్లు గంధం సునీత శుక్రవారం ఒక ప్రకటనలో తెలియచేశారు. రాజమహేంద్రవరం , అమలాపురం, కాకినాడ, పెద్దాపురం, పిఠాపురం, రామచంద్రపురం, రాజోలు, ప్రత్తి పాడు, ఆలమూరు, తుని, ముమ్మిడివరం, కొత్తపేట, అనపర్తి, రంపచోడవరం, అడ్డతీగల కోర్టుల్లో జాతీయ లోక్ అదాలత్ నిర్వహించనున్నట్లు తెలియ చేశారు.

రైతులను అన్ని విధాలుగా ఆదుకుంటాం

ఎమ్మెల్యే జక్కంపూడి రాజా

విశాలాంధ్ర - సీతానగరం: రైతులను అన్ని విధాలుగా ఆదుకుంటామని రాజానగరం నియోజకవర్గ ఎమ్మెల్యే జక్కంపూడి రాజా అన్నారు. శుక్రవారం మండలంలో వివిధ గ్రామా లలో వరద ముంపునకు గురైన పంటలను రైతులతో కలిసి ఎమ్మెల్యే పరిశీలిం చారు. దీనిలో భాగంగా వరదలో మునిగిన పంట పొలాల్లో దిగి రైతులతో చర్చించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జక్కంపూడి రాజా మాట్లాడుతూ సీఎం జగన్మోహన్ రెడ్డి రైతుల విషయంలో తుఫాను వలన నష్టపోయిన రైతులకు మానవత్వంతో వ్యవహరించాలని నష్టపోయిన రైతులను చేయూత అందించాలని స్పష్టమైన ఆదేశాలు ప్రజాప్రతినిధులకు, అధికారులకు జారీ చేశారన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ ఏ డి మలికార్జున రావు, ఏ ఓ సూర్య రమేష్, కన్వీనర్ గంటా శ్రీనివాస, కో కన్వీనర్ కరూటూరి హరిబాబు, ఎంపీపీ గుర్రాల జ్యోత్స్న, వి ఆర్ ఓలు, వి ఏ ఎలు మొదలగు వైసీపీ నాయకులు కార్యకర్తలు రైతులు పాల్గొన్నారు.

ఆడుదాం ఆంధ్రకు కిట్లు పంపిణీ

విశాలాంధ్ర - యు కొత్తపల్లి : ఆడుదాం ఆంధ్ర కార్యక్రమానికి శుక్రవారం మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో క్రీడా సామాగ్రిని అందజేశారు. మండలంలో ఉన్న 24 సచివాలయాలకు వైస్ ఎంపీపీ చెట్టు బత్తిన సురేష్ కుమార్(నాని), ఎంపీడీవో వెంకటనారాయణ చేతుల మీదుగా సచివాలయ సిబ్బందికి అందజేశారు. గ్రామస్థాయిలో యువతి, యువకులను క్రీడల పట్ల ప్రోత్సహించే ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం ఆడదాం ఆంధ్ర కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రతి ఒక్కరు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఈవోపీఆర్డి భాస్కర్, కటారి చంటిబాబు, గ్రామ కార్యదర్శి పాల్గొన్నారు.

అన్ని వర్గాలకు సీఎం ప్రాధాన్యత

విశాలాంధ్ర - అనపర్తి : అన్ని వర్గాల ప్రజలకు సమాన ప్రాధాన్యత ఇస్తూ వారి అభ్యున్నతికి సిఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డి కృషి చేస్తున్నారని ఎమ్మెల్యే డాక్టర్ సత్తి సూర్యనారాయణరెడ్డి అన్నారు. శుక్రవారం స్థానిక వైసీపీ కార్యాలయం వద్ద ఉన్నతి మహిళా శక్తి పథకం ఎస్ సి, ఎస్ టి డ్వాక్రా మహిళలకు జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ వైయస్సార్ కేపీ శాఖ ద్వారా మంజూరైన ప్రయాణికుల ఆటో బిక్కవోలుకు చెందిన శ్రీ మహాలక్ష్మి మహిళా శక్తి సంఘం సభ్యురాలు బొండపల్లి లక్ష్మికి ఎమ్మెల్యే చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వైసిపి నేత డాక్టర్ జంగా మురళీకృష్ణారెడ్డి, ఇతర సభ్యులు పాల్గొన్నారు.

జ్ఞాన విస్తృతికి క్విజ్ పోటీలలో పాల్గొనండి

విశాలాంధ్ర - కాకినాడ : జ్ఞాన విస్తృతితో పాటు, ఆత్వ విశ్వాసాన్ని పెంపొందించే క్విజ్ పోటీలలో విద్యార్థులందరూ ఉత్సాహంగా పాల్గొవాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ కృతికా శుక్లా కోరారు. ధీరూభాయి అంబానీ జయంతి పురస్కరించి రిలయన్స్ ఇండస్ట్రీస్ సంస్థ సామాజిక సేవా కార్యక్రమాల్లో భాగంగా శుక్రవారం మధ్యాహ్నం స్థానిక అంబేత్కర్ భవన్ ఆడిటోరియంలో పాఠశాల విద్యార్థులకు క్విజ్ పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు. జిల్లాలో ప్రభుత్వ, ప్రయివేట్ పాఠశాలల్లో 9,10 తరగతులు చదువుతున్న సుమారు 600 మంది విద్యార్థిని విద్యార్థులు ఈ పోటీలో ఉత్సాహంగా పాల్గొన్నారు. కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ డా కృతికా శుక్లా ముఖ్య అతిధిగా హాజరై, జ్యోతి ప్రజ్వలన చేసి పోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ క్విజ్, వక్తృత్వం, డ్రాయింగ్ వంటి పోటీలలో పాల్గొనడం విద్యార్థులలో మేథో వికాసానికి దోహదం చేయడంతో బాటు, భావి జీవితంలో చైతన్యంతో ముందుకు సాగేందుకు ఆత్మవిశ్వాసాన్ని పెంపొందిస్తుదని తెలిపారు. ఇటువంటి పోటీల్లో జిల్లాలోని విద్యార్థులు అందరూ తప్పని సరిగా పాల్గొవాలని ఆమె కోరారు. సామాజిక సేవా దృక్పథంతో ఈ పోటీలు నిర్వహించిన రిలయన్స్ ఇండస్ట్రీస్ సంస్థను, పోటీలలో పాల్గొనేలా ప్రోత్సహించిన ఉపాధ్యాయులను జిల్లా కలెక్టర్ అభినందలు తెలియజేశారు. పోటీలలో విజేతలుగా నిలిచిన శ్రీనగర్ మున్సిపల్ హైస్కూల్ విద్యార్థులకు లాప్ టాప్‌లను, రన్నర్స్‌గా నిలిచిన ఉండూరు జడ్పి ఉన్నతపాఠశాల విద్యార్థులకు టాబ్ లను, మరో 5 పాఠశాలల విద్యార్థులకు సైకిళ్లను రిలయన్స్ సంస్థ సైట్ హెడ్ అక్షయ భక్షి, సిఎస్ఆర్ హెడ్ పోతాప్రగడ సుబ్రహ్మణ్యం అందజేశారు.

రెండు గుర్తు తెలియని మృతదేహాలు లభ్యం

విశాలాంధ్ర - కిర్లంపూడి : కిర్లంపూడి మండలంలో రెండు గుర్తు తెలియని మృతదేహాలు లభ్యమైనట్లు కిర్లంపూడి ఎస్సై బి. ఉమామహేశ్వరరావు తెలిపారు. ఆయన తెలిపిన వివరాలు ప్రకారం కిర్లంపూడి మండలం బూరుపూడి, రామవరం గ్రామాల మధ్య జాతీయ రహదారి మధ్యలో మొక్కల వద్ద సుమారు 65 సంవత్సరాల వయసు గల వ్యక్తి మృతదేహం లభ్యమైందన్నారు.

గోనేడ ఏలేరు కాలువలో మరో గుర్తుతెలియని మృతదేహాన్ని కనుగొన్నట్టు ఎస్సై తెలిపారు. మృతదేహాల ఆచూకీ తెలిసినవారు తమను సంప్రదించాలని ఎస్ఐ ఉమామహేశ్వరరావు ఒక ప్రకటనలో కోరారు.

మహారాజశ్రీ 2వ అదనపు జిల్లా కోర్టు వారి దివ్య సముఖమునకు : అమలాపురం

ఎ.ఎస్.నెం.31/2023

బిట్వీన్:

జగత నాగేశ్వరరావు మరియు ఇతరులు - అప్పీలెంట్స్

&

కొంపెల్ల సూర్యనారాయణ (లేటు) మరియు ఇతరులు - రెస్పాండెంట్స్

ప్రకటన

ఆర్.6: కొంపెల్ల పరంజ్యోతి, తండ్రి సూర్యనారాయణ, ప్రైవేటు ఎంప్లాయి, ముమ్మిడివరం, ముమ్మిడివరం మండలం, డా॥ బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా

పై నెంబరు అప్పీలులో ఎ.ఎస్.నెం. 31/2023లో 6వ రెస్పాండెంట్ అయిన మీకు ఎన్ని పర్యాయములు అప్పీలు నోటీసులు పంపిననూ మీకు అమలు జరిగి యుండలేదు. శ్రీ కోర్టువారి ఉత్తర్వు ప్రకారం పేపరు ప్రకటన ద్వారా 6వ రెస్పండెంట్ అయిన మీకు తెలియపచుచున్నాము. వాయిదా 12-12-2023వ తేదీన స్వయంగా గానీ, మీ ప్లీడరు గారి ద్వారా గాని వచ్చి ఉదయం 10.30 ని॥లకు శ్రీ కోర్టువారి ఎదుట హాజరై మీయొక్క అభ్యంతరములు తెలిపరచుకోవలెను. లేనిచో పరోక్షముగా తీర్మానితులు అవుదురు.

వాయిదా: 12-12-2023: సమయం 10.30 ని॥లకు

Sri K.Mallaparaju, Sri K.S.Sri Ram
Advocates, Amalapuram

మహారాజశ్రీ కాకినాడ 2వ అదనపు సీనియర్ సివిల్ జడ్జివారి కోర్టులో

O.S. No. 106/2021
I.A. No. 165/2023

Between :

గొల్లపల్లి లక్ష్మణబాబు ...పిటీషనర్ / వాది

మరియు

కర్రి పద్దరాజు (Died) మరియు అదర్స్ ...రెస్పాండెంట్లు / ప్రతివాదులు

R8 - కర్రి ధనరాజు, S/o. కర్రి పద్దరాజు డో.నెం. 2-92, కొవ్వాడ, కాకినాడ రూరల్ మండలం.

పై నెంబర్ దావాలో 1వ ప్రతివాది కర్రి పద్దరాజు చనిపోయినందున మిమ్ములను వారసులుగా చేర్పించమని కోరుచూ దాఖలు చేసిన LR పిటీషన్‌లో మీ హాజరు నిమిత్తం **ది. 26-12-2023 తేదీకి** వాయిదా అయి ఉన్నది. మీకు అక్షేపణలు ఉన్న యెడల ఆ రోజు **ఉదయం గం. 10-30 ని॥లకు** పై కోర్టులో హాజరు అయి తెలియపర్చుకోవలెను. లేని యెడల మీ పరోక్షమున విచారించి తీర్మానించడమగును.

పేపకాయల రామకృష్ణ
మల్లిపూడి సత్యనారాయణ
మాగాపు చైతన్య కుమార్

అడ్వకేట్స్, మెహర్ భవన్, రామారావుపేట, కాకినాడ.

కాకినాడ.
ది.08-12-2023

సెల్: 9440178750

In The Court of the 1st PRL Senior Civil Judge, Kakinada
OP No.354/2023

Between:

Mallipeddi Devi ....Petitioner

And

Mallipeddi Kanna Babu ...Respondent

NOTICE OF RESPONDENT

Mallipeddi Kannababu, S/o.Raamana, D.No.16-24-34, Sambamurthy Nagar, Dairy Form Centre, Kakinada.

ఇందుమూలముగా పై రెస్పాండెంట్‌కి తెలియజేయునది ఏమనగా పై పిటీషనర్ రెస్పాండెంట్‌ని కాపురానికి తీసుకొని వెళ్ళమని పై కోర్టులో పిటీషన్ దాఖలు చేసియున్నారు. కావున శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల మేరకు **తేది. 18-12-2023**కి వాయిదా వేసి ఉన్నారు. ఆ దినం మీరు స్వయంగా గాని లేదా మీ వకీలు గారి ద్వారా పైన తెలిపిన కోర్టులో ఉదయం 10.30 ని॥లకు హాజరై మీ ప్రతి వాదనను దాఖలు చేసుకొనవలెను. పైన చెప్పబడిన దినం సందు మీరు హాజరు కాకుండా తప్పిన యెడల సదరు కేసును మీ పరోక్షమున శ్రీ కోర్టు వారు తీర్మానించబడునని తెలియజేయడమైనది.

K. కళ్యాణి
న్యాయవాది, కాకినాడ.
సెల్: 84979 98556

విశాలాంధ్ర గోదావరి జిల్లా
కాకినాడ, తూర్పుగోదావరి, కోనసీమ

డేటా ప్రాసెసింగ్ సెంటర్ ప్రారంభం

విశాలాంధ్ర - కాకినాడ : జిల్లా సర్వే, భూమి రికార్డుల కార్యాలయంలో నూతనంగా ఏర్పాటు చేసిన జిల్లా డేటా ప్రాసెసింగ్ సెంటర్‌ను జిల్లా కలెక్టర్ డాక్టర్ కృతికా శుక్లా, జాయింట్ కలెక్టర్ ఎస్ ఇలక్కియతో కలిసి శుక్రవారం మధ్యాహ్నం ప్రారంభించారు. జిల్లాలో అత్యాధునిక సాంకేతికత, సాధనాలతో నిర్వహిస్తున్న కీ సర్వే కార్యక్రమంలో క్షేత్ర స్థాయిలో మండలాల్లో సేకరించిన డిజిటల్ సమాచారాన్ని స్క్రుటినైజింగ్, రెక్టిఫికేషన్లు నిర్వహించి మాపింగ్ చేసేందుకు ఈ డేటా సెంటర్ సేవలు అందించనుంది. ఈ సందర్భంగా జిల్లా సర్వే విభాగానికి జిల్లా కలెక్టర్ అభినందనలు తెలియజేస్తూ, నూతనంగా అందుబాటులోకి వచ్చిన ఈ కేంద్రం సేవలతో జిల్లాలో రిసర్వే కార్యక్రమాన్ని ఖచ్చితత్వంతో, మరింత త్వరితగతిన నిర్వహించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా సర్వే, భూమి రికార్డుల శాఖ అధికారి బి. లక్ష్మీనారాయణ, మండల, గ్రామ సర్వేయర్లు, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

జగనన్న కాలనీలలో మౌలిక సదుపాయాలు మృగ్యం

విశాలాంధ్ర-కొవ్వూరు : జిల్లా వ్యాప్తంగా జగనన్న కాలనీలలో మౌలిక సదుపాయాలు కల్పించక పోవ డంతో ఈ తుఫాను వల్ల ఆ కాలనీలు నీట మునిగి లబ్ధిదారులకు నరకం చూపిస్తున్నాయని కొవ్వూరు నియోజకవర్గ తెదేపా ద్విసభ్య కమిటీ సభ్యులు జొన్నలగడ్డ చౌదరి, కంటమని రామకృష్ణ పేర్కొన్నారు. తెదాపా నాయకులతోపాటు వర్ష ప్రభావిత ప్రాంతాల్లో పర్యటించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాలనీల్లో లబ్ధిదారులను హడావుడి చేసి ఇళ్లు నిర్మింప చేశారన్నారు. నిర్మాణం జరగకపోతే స్థలాలను వెనక్కి తీసుకుంటామని చెప్పడంతో లబ్ధిదారులు అప్పులు చేసి నిర్మించుకున్నారన్నారు. ఈ సమయంలో రోడ్లతో పాటు, తాగునీరు, డ్రైనులు, ఏర్పాటు చేయకపోవడం వల్ల ఇళ్లు కట్టుకున్న లబ్ధిదారులు నరకం అనుభవిస్తున్నారని వారు తెలిపారు ఈ కార్యక్రమంలో కొవ్వూరు నియోజకవర్గం నుంచి టికెట్ కోసం ఆశావహులు జిజి చలం, వేమగిరి వెంకట్రావు, పట్టణ అధ్యక్షులు దాయన రామకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

కులగణన సక్రమంగా నమోదు చేయాలి

విశాలాంధ్ర - గోకవరం : గోకవరం మండలంలో జరిగే కుల గణనను అధికారులు సక్రమంగా నమోదు చేయాలని ఎండిఓ కె. పద్మజ్యోతి అన్నారు. త్వరలో జరిగే కులగణనపై గోకవరం మండల పరిషత్ కార్యాలయంలో శుక్రవారం ప్రజా ప్రతినిధులు, సచివాలయం సిబ్బంది, పంచాయతీ కార్యదర్శులు వలంటీర్ల సమ క్షంలో రౌండ్ టేబుల్ సమావేశం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎంపీపీ సుంకర శ్రీవల్లి వీరబాబు పాల్గొన్నారు .అనంతరం ఆయన మాట్లాడుతూ కుల గణన నమోదు ఎటువంటి అవకతవకలు లేకుండా సక్రమంగా జరపాల న్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో ఎ. శ్రీనివాస్, ఎంఈఓ బి. గౌరమ్మ, ఈవోపీఆర్డి రాజేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

సేంద్రియ ఎరువులతో మంచి ఆహారం

విశాలాంధ్ర - గోకవరం : సేంద్రియ ఎరువులు పద్ధతి ద్వారా ప్రకృతి వ్యవసాయం చేయడం రైతులకు తక్కువ ఖర్చు, మంచి ఆహారం కాకుండా తుఫాన్ కారణంగా నష్టం జరగకుండా ఉంటుందని జిల్లా ప్రకృతి వ్యవసాయ శాఖ జాయింట్ అధికారి మహబూబ్ వల్లి అన్నారు. తూర్పుగోదావరి జిల్లా గోకవరం మండలం పలు గ్రామాల్లో శుక్రవారం ఆయన మండల ప్రకృతి వ్యవసాయ సిబ్బందితో కలిసి, ప్రకృతి వ్యవసాయానికి, రసాయనిక వ్యవసాయానికి రెండు అట్లు తేడాను డ్రోన్ కెమెరాతో సర్వే నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మిచౌంగ్ తుఫాన్ ప్రభావంతో కురుస్తున్న వర్షాలకు రైతులు చాలా మొత్తంలో రైతులు నష్టపోయారని ఆయన అన్నారు. ప్రకృతి పద్ధతిలో వ్యవసాయం సాగు చేస్తే నేల సారాంశం పెరిగి పంటకు బలాన్నిస్తుందని అటువంటి పంట తుఫాన్ ప్రభావంతో దెబ్బ తినకుండా ఉంటుందని అన్నారు. ప్రతి రైతు ప్రకృతి వ్యవసాయం ద్వారా వ్యవసాయాలు చేసి ఆరోగ్యంతో పాటు నేలసారాన్ని కూడా కాపాడాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రకృతి ఫామింగ్ అసోసియేట్ ప్రగడ వెంకట సాయి గౌతమ్, జిల్లా జూనియర్ప్రాజెక్టు ఎగ్జిక్యూటివ్ రామకృష్ణ, మండల ప్రకృతి వ్యవసాయ అధికారి లగుడు దేవి, ప్రకృతి వ్యవసాయ సిబ్బంది ఇల్లపు శివ సోమేశ్వరి, వానపల్లి సౌజన్య, జాజుల సూర్య కుమారి, ఆకుల దొరబాబు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

రైతులను ఆదుకోవడంలో ప్రభుత్వ విఫలం

విశాలాంధ్ర - సీతానగరం: రైతులను ఆదుకోవడంలో రాష్ట్ర ప్రభుత్వం విఫలమైందని టిడిపి నియోజవర్గ ఇన్‌చార్జి బొడ్డు వెంకటరమణ చౌదరి అన్నారు. శుక్రవారం మండలంలోని మిర్తిపాడు నుండి బొబ్బి లంక రహదారి మధ్యలో నున్న కాజ్వేను తొలగించడంతో ఆ రహదారి పై రాకపోకలు నిలిచాయి. ఆ కాజ్వేను పరిశీలించారు. అనంతరం మిర్తిపాడు పొగాకు రైతులతో సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా వెంకటరమణ చౌదరి మాట్లాడుతూ మిచౌంగ్ తుపాను బాధితులను ఆదుకోవడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందన్నారు. రైతులకు జరిగిన నష్టానికి, తుఫాన్ బారిన పడి ప్రజలు కష్టాల పాలు కావడానికి ప్రభుత్వమే కారణం అన్నారు. ఈ కార్యక్రమంలో కాండ్రు శేఖర్, పృథ్వీ, టిడిపి నాయకులు, కార్యకర్తలు, రైతులు పాల్గొన్నారు.

చేలల్లో నీరు మళ్లింపు

విశాలాంధ్ర - ఆత్రేయపురం : డాక్టర్ బిఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా కొత్తపేట నియోజకవర్గం ఆత్రేయపురం మండలం రాజవరం గ్రామంలో నీట మునిగిపోయిన పంటను సర్పంచ్ మంగదేవి వీరాంజనేయులు, వార్డు సభ్యులు పరిశీలించారు. రైతులతో మాట్లాడి వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం తహసీల్దార్‌ను కలిసి, రైతులు పడుతున్న సమస్యలను వివరించారు.

ఎకరానికి రూ. 20,000 నష్టపరిహారం ఇవ్వాలి

విశాలాంధ్ర-కొవ్వూరు : తుపాను కారణంగా నష్ట పోయిన రైతులం దరికీ ఎకరానికి రూ.20 వేలు ప్రభుత్వం సహాయం చేయాలని బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు పిక్కి నాగేంద్ర డిమాండ్ చేశారు. మిచౌంగ్ తుఫాను బాధిత రైతులను వెంటనే ఆదుకోవాలని కోరారు. తూర్పు గోదావరి జిల్లా తాళ్లపూడి, కొవ్వూరు మండలాలలో బిజెపి కిసాన్ మోర్చా బృందం పర్యటించింది. కొవ్వాడ కాలువ సమస్య పరిష్కరించడానికి కమిటీ వేయాలని నాగేంద్ర డిమాండ్ చేశారు.

గుర్రపు డెక్క తొలగింపు

విశాలాంధ్ర-ఆచంట: రైతుల సంక్షేమమే ముఖ్యమంత్రి జగనన్న లక్ష్యమని ఆచంట మండల సర్పంచ్‌ల ఛాంబర్ అధ్యక్షులు సుంకర సీతారామ్ అన్నారు. ఆచంట మండలం కొడమంచిలి తాడేరు డ్రైన్‌లో గుర్రపు డెక్క పేరుకుపోవడంతో దగ్గరుండి జేసీబీతో తొలగించారు. ఈ సందర్భంగా సుంకర సీతారామ్ మాట్లాడుతూ రైతులు ఇబ్బందులు పడకూడదనే ఉద్దేశ్యంతో తక్షణమే స్పందించి గుర్రపుడెక్క జెసిబి ద్వారా తొలగించినట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో రైతులు , గ్రామప్రజలు పాల్గొన్నారు.

రైతుల తిప్పలు

విశాలాంధ్ర-ఆచంట: మిచౌంగ్ తుపానుధాటికి ఆరుగాలం శ్రమించి పండించిన ధాన్యం తడిసిపోగా రైతులు ధాన్యాన్ని ఆరబెట్టుకునే పనిలో పడ్డారు. కొంత ధాన్యం మొలకలు వచ్చి ధాన్యం నాణ్యత పడిపోయి పెట్టిన పెట్టుబడి వస్తుందో లేదో అని రైతులు వాపోతున్నారు. ప్రభుత్వం నిబంధనలు సడలించి తేమ శాతంతో నిమిత్తం లేకుండా ధాన్యాన్ని కొనుగోలు చేయాలని రైతులు కోరుతున్నారు.

పట్టుదల, కఠోరశ్రమే విజేతలపాలిట బ్రహ్మాస్త్రాలు

విశాలాంధ్ర -తాడేపల్లిగూడెం రూరల్: విజేతల వెనుక ఎటువంటి మంత్రదండం ఉండదని, క్రమశిక్షణ, చక్కని ప్రణాళిక, అంకితభావం, కఠోర శ్రమ, సాధించాలనే పట్టుదలే వారిపాలిట బ్రహ్మాస్త్రాలని ఏపీ నిట్ రీసెర్చ్ అండ్ కన్సల్టెన్సీ అసోసియేట్ డీన్ డాక్టర్ వి.సందీప్ సూచించారు. నిట్ రిజిస్ట్రార్ డాక్టర్ పి.దినేష్ శంకర్ రెడ్డి ఆదేశాలమేరకు గూడెం మహతి ఇంగ్లీష్ మీడియం పాఠశాల విద్యార్థులు శుక్రవారం ఏపీ నిట్ ప్రాంగణాన్ని సందర్శించారు. ప్రాంగణంలోని ఇండోర్ స్టేడియం, ప్రయోగశాలలు, గ్రంధాలయాన్ని, వర్క్ షాపులను పరిశీలించారు. యంత్రాల పనితీరు, వాటి ప్రాధాన్యతను విద్యార్థులు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా నిర్వహించిన సమావేశంలో సందీప్ మాట్లాడుతూ విద్యార్థులు వేసే ప్రతి అడుగు విజయానికి మెట్టుగా నిలిచినపుడే ఉన్నత శిఖరాలను సులువుగా అధిరోహించటం సాధ్యమవుతుందని తెలిపారు. పాఠశాల స్థాయి నుంచే లక్ష్యాలను నిర్దేశించుకుని వాటి సాధనకు నిరంతరం కృషి చేయాలన్నారు. ఆధునిక పోటీ ప్రపంచంలో రాణించాలంటే సాంకేతికతను అందిపుచ్చుకోవటంతోపాటు అన్ని అంశాలపై అవగాహనను పెంచుకోవాలని చెప్పారు. విద్యార్థుల్లో దాగివున్న సృజనాత్మకతను వెలికి తీయడానికి ఇటువంటి క్షేత్రస్థాయి పర్యటనలు ఎంతగానో దోహదపడతాయని వివరించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

యువత ఆడుదాం ఆంధ్రా వినియోగించుకోవాలి

విశాలాంధ్ర-టి నరసాపురం: యువత ఆడుదాం ఆంధ్రా కార్యక్రమాన్ని వినియోగించుకోవాలని జడ్పీటీసీ సభ్యులు సామంతపూడి బాల సూర్య నారాయణ రాజు (సూరిబాబు) అన్నారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఆడుదాం ఆంధ్రా కిట్లు శుక్రవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువతలో ఉన్న నైపుణ్యాన్ని గుర్తించడానికి ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి చేస్తున్న ఈ ప్రయత్నం సఫలీకృతం కావాలని ఆశాభావం వ్యక్తం చేశారు.మారుమూల ప్రాంతాల్లో ఉన్న యువకుల ప్రతిభ ఈ ఆడుదాం ఆంధ్రా కార్యక్రమం ద్వారా బయట పడుతోందని అన్నారు.మండలం లోని యువకులు అందరూ ఆడుదాం ఆంధ్రా కార్యక్రమంలో రిజిస్ట్రేషన్ చేయించుకోవాలని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎంపీపీ డి. లక్ష్మి వెంకటేశ్వరరావు సర్పంచ్ మోదుగు సునంద, ఎంపిటిసి నార్లపాటి వెంకటేశ్వరరావు,పంచాయతీ విస్తరణ అధికారి బి రాం ప్రసాద్, దేవరపల్లి ముత్తయ్య, కురసం నిరీక్షణ రావు, సీనియర్ అసిస్టెంట్ సత్యనారాయణ, పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

తడిసిన ధాన్యం కొనుగోలు చేస్తాం

విశాలాంధ్ర - ముదినేపల్లి : తడిచిన , రంగుమారిన ధాన్యాన్ని రైతులు నష్టపోకుండా కొనుగోలు చేస్తామని ఎంపీపీ రామిశెట్టి సత్యనారాయణ అన్నారు.మిచౌంగ్ తుఫాన్ కారణంగా పంట నష్టం వాటిల్లిన పొలాలను కాకరవాడలో పరిశీలించారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ తుపాను కారణంగా పంట నీళ్ల పాలయ్యిందని, రైతులు ఆందోళన చెందనవసరం లేదన్నారు. నష్టపోయిన రైతులను ఆదుకుని వారికి నష్టపరిహారం చెల్లించేలా ప్రభుత్వం చర్యలు చేపడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కాగిత రామారావు, సర్పంచ్ల ఫోరం అధ్యక్షులు శీలం రామకృష్ణ , మండల కో-ఆప్షన్ సభ్యులు షేక్ అల్లాబక్షు, కోమటి విష్ణువర్ధన్ , మరీదు నాగరాజు , వీరమల్లు స్వామి తదితరులు పాల్గొన్నారు.

చిత్రకారుడు డాక్టర్ వెంపటాపునకు అంతర్జాతీయ "కళా గౌరవ్ సమ్మాన్ " అవార్డు

విశాలాంధ్ర -తణుకు: ఇటీవల ఉత్తర ప్రదేశ్ రాష్ట్రం బరెల్లికు చెందిన కళారత్నం ఫౌండేషన్ ఆఫ్ ఆర్ట్ సొసైటీ అంతర్జాతీయ స్థాయిలో ఆన్ లైన్ ఆర్ట్ కాంపిటీషన్స్ నిర్వహించింది. ఈ పోటీలలో చిత్రకారుడు డాక్టర్ వెంపటాపు చిత్రించిన "అఫెక్షన్" చిత్రానికి ప్రథమ బహుమతిగా కళా గౌరవ్ సమ్మాన్ అవార్డ్ దక్కింది.ఆజాది కా అమృత్ మహోత్సవ్ కార్యక్రమంలో భాగంగా ఈ సంస్థ ఈ పోటీలు నిర్వహించిందని వెంపటాపు ఒక ప్రకటనలో తెలిపారు.అంతర్జాతీయ స్థాయిలో ప్రశంసా పత్రం, ట్రోఫీ అందుకున్న వెంపటాపు ను జడ్పీ బాలుర ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు కె.పద్మావతి, సిబ్బంది కార్యదర్శి జీ .జె .ప్రభువరం, జయకుమార్, పాలా కృష్ణ, షరీఫ్, వీరభద్రమ్, సంజయ్ గాంధీ, వీరబాబు, పాపారావు, రాధ, షీలా, సురేంద్ర, తణుకు పట్టణ ప్రముఖులు తదితరులు అభినందించారు.

ఇంజేటివారిపాలెంలో మహిళల ఐక్య ర్యాలీ

విశాలాంధ్ర-మొగల్తూరు: మొగల్తూరు ఇంజేటివారిపాలెం గ్రామంలోని క్రీస్తు లూథరన్ దేవాలయం నందు శుక్రవారం ఉదయం మొగల్తూరు పేరిష్ -2 పాస్టర్ రెవ.తలారి కొండయ్య మోజెష్ మార్టిన్ ఆధ్వర్యంలో మహిళల ర్యాలీ కార్యక్రమం నిర్వహించారు.తలారి వాణి మార్టిన్ అధ్యక్షతన నిర్వహించిన ఈ కార్యక్రమంలో ముందుగా పేరిష్ లోని కొండావారిపాలెం, గోడావారిపేట, రాజుగారితోట, పాలకమ్మచెరువు, నక్కావారిపాలెం సంఘాల మహిళలు పెద్ద ఎత్తున పాల్గొని ర్యాలీ చేశారు.అనంతరం దేవాలయం నందు వర్తమాన ప్రార్థన అవసరత అనే అంశం పై ఆర్. దీప్తి సుధీర్ వాక్య పరిచర్య చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ స్త్రీలు జ్ఞానం కలిగి తమ కుటుంబాలను కట్టుకోవాలనే వాక్యాన్ని అనుసరించి జీవితాలను మాదిరిగా మలచుకోవాలని సూచించారు.అనంతరం స్త్రీలకు బైబిల్ క్విజ్, ఆటలు,పాటల పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో పేరిష్ డెలిగేట్ బొడ్డుపల్లి సుబ్బారావు, ఆల్టర్నేట్ డెలిగేట్ కోనాల ప్రసాదరావు,సి. ఆర్ పిట్టా చార్లెస్, విల్లూరి లాజర్,కొండా శేఖర్, చర్చ్ కమిటీ సభ్యులు ఇంజేటి సాల్మన్ రాజు, పిట్టా శ్రీనివాసరావు, పుచ్చకాయల డేవిడ్ రాజు, మొగల్తూరు పేరిష్ 2 పరిధిలోని ఆరు సంఘాల నుండి పెద్ద ఎత్తున స్త్రీలు పాల్గొన్నారు.

ఖరీఫ్ ధాన్యాన్ని మార్చి వరకు కొనుగోలు చేస్తాం

రాష్ట్ర పౌర సరఫరాల శాఖ కమిషనర్ హెచ్. అరుణ్ కుమార్

విశాలాంధ్ర-పెదపాడు : రాష్ట్రంలో ఖరీఫ్‌లో పండిన ధాన్యాన్ని వచ్చే ఏడాది మార్చి నెల వరకు కొనుగోలు చేసేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని, రైతులు ఈ విషయంలో ఎటువంటి ఆందోళన చెందవద్దని రాష్ట్ర పౌర సరఫరాల శాఖ కమీషనర్ హెచ్. అరుణ్ కుమార్ చెప్పారు. పెదపాడు మండలం కొక్కిరపాడు, వట్లూరు, రైతు భరోసా కేంద్రాలలో ధాన్యం కొనుగోలును, సీతారాంపురంలో దెబ్బతిన్న పంట పొలాలను, శుక్రవారం అధికారులతో కలిసి పరిశీలించి అక్కడ రైతుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా అరుణ్ కుమార్ మాట్లాడుతూ తుపాను కారణంగా రైతులకు ఎటువంటి నష్టం వాటిల్లకుండా చూడడమే రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన ఉద్దేశ్యమన్నారు. గత రబీలో అనుభవాలను దృష్టిలో ఉంచుకుని ప్రస్తుత ఖరీఫ్ లో ధాన్యం కొనుగోలు కేంద్రాలను రాష్ట్రవ్యాప్తంగా ముందస్తుగా నవంబర్ నెలలోనే ప్రారంభించామన్నారు. రంగుమారిన ధాన్యం, నూకశాతంపై రైతుకు మిల్లర్లకు నష్టం కలగకుండా చర్యలు తీసుకుంటామన్నారు. జిల్లా జాయింట్ కలెక్టర్ బి. లావణ్య వేణి మాట్లాడుతూ జిల్లాలో 2 లక్షల 67 వేల మెట్రిక్ టన్నుల ధాన్యం దిగుబడి వచ్చిందన్నారు. ఇంతవరకు 1. 10 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని సేకరించామన్నారు. గత రెండు రోజులుగా తుపాను వలన జిల్లాలో ఉంగుటూరు, భీమడోలు, నిడమర్రు, దెందులూరు, పెదపాడు మండలాల్లో ధాన్యం అధికంగా సాగు చేస్తారన్నారు. రైతుల నుండి ధాన్యం సేకరణలో ఆన్లైన్ విధానం సడలించి ఆఫ్ లైన్ విధానంలో దగ్గరలోని రైస్ మిల్లులకు తరలిస్తున్నామన్నారు.జిల్లా పౌరసరఫరా అధికారి ఆర్. సత్యనారాయణ రాజు, జిల్లా వ్యవసాయ శాఖాధికారి వై. రామకృష్ణ, ఆర్డీఓ ఎస్. ఎస్. కె. ఖాజావలి , పౌర సరఫరా సంస్థ జిల్లా మేనేజర్ మంజుభార్గవి, జిల్లా వ్యవసాయ సలహా మండలి చైర్మన్ వెజ్జు వెంకటేశ్వరరావు జిల్లా రైస్ మిల్లర్ల అధ్యక్షులు ఆళ్ళ సతీష్ చౌదరి, తహసీల్దార్ విజయకుమార్, పౌర సరఫరాలు, రెవిన్యూ , వ్యవసాయ శాఖల సిబ్బంది పాల్గొన్నారు.

రైతాంగాన్ని ఆదుకుంటాం

విశాలాంధ్ర- జంగారెడ్డిగూడెం: మిచౌంగ్ తుఫాన్ వల్ల చింతలపూడి నియోజక వర్గంలో పంట నష్ట పోయిన ప్రతీ రైతును ప్రభుత్వం ఆదుకుంటుందని, తడసిన ప్రతీ గింజ ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందని చింతలపూడి ఎమ్మెల్యే వి ఆర్ ఎలిజా తెలియచేశారు.శుక్రవారం స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఎమ్మెల్యే ఎలిజా మాట్లాడుతూ నియోజక వర్గంలో వేలాది మంది రైతులు తమ పంటలు కోల్పోయి కష్టాల్లో ఉన్నారన్నారు.ఇప్పటికే పంట నష్టపోయిన రైతులకు ప్రభుత్వం నుంచి పరిహారం కోసం ముఖ్యమంత్రిని కోరినట్లు చెప్పారు.చింతలపూడి నియోజకవర్గం లో 5299 ఎకరాల్లో వరి, 620 ఎకరాల్లో వేరుశనగ, 1200 ఎకరాల్లో పొగాకు, 299 ఎకరాల్లో పత్తి, 1630 ఎకరాల్లో మొక్క జొన్న పంటలకు నష్టం వాటిల్లినట్లు ఎమ్మెల్యే వెల్లడించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ బత్తిన లక్ష్మి,పట్టణ వైసీపీ అధ్యక్షుడు చిటికెల అచ్యుత రామయ్య తదితరులు పాల్గొన్నారు.

రైతులకు నష్టపరిహారం చెల్లిస్తాం

విశాలాంధ్ర - జీలుగుమిల్లి : ఇటీవల కురిసిన మిచౌంగ్ తుపాను ప్రభావంతో నష్టపోయిన పంటలను ఎమ్మెల్యే తెల్లం బాలరాజు శుక్రవారం పరిశీలించి, ఆయా పంట రైతులను పరామర్శించారు. మండలంలోని పి.రాజవరం బర్రింకలపాడులో ఎమ్మెల్యే బెల్లం బాలరాజు పర్యటించి పంట నష్టాల అంచనాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ మెట్ట ప్రాంతాల్లో ప్రధానమైన పంటలు పొగాకు, మొక్కజొన్న, ప్రత్తి,వేరుశనగ పంటల కు అపార నష్టం జరిగిందన్నారు.మిచౌంగ్ తుఫాను రైతులను అల్లకల్లోలం చేసిందన్నారు. రైతులకు అండగా ఉండేందుకు ముఖ్యమంత్రి జగన్ ప్రత్యేకంగా క్షేత్ర స్థాయిలో పంట నష్టాలను సేకరించి నష్టపరిహారాలను అందించే దిశగా అడుగులు వేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి మల్లం వసంతరావు, ఎంపీపీ కోర్స పోచమ్మ, మండల పార్టీ అధ్యక్షులు చందా ప్రసాద్, సొసైటీ అధ్యక్షులు బోధ శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

క్రీడా కిట్‌లు పంపిణీ

విశాలాంధ్ర - లింగపాలెం : ఆడుదాం-ఆంధ్రా క్రీడలను విజయవంతంగా నిర్వహించి క్రీడాకారులను ప్రోత్సహించాలని మండల పరిషత్ అధ్యక్షురాలు ముసునూరు వెంకటలక్ష్మి అన్నారు. ఆడుదాం ఆంధ్రా కోసం ప్రతీ గ్రామానికి క్రీడా కిట్‌లను ఈమె శుక్రవారం మండల పరిషత్ కార్యాలయంలో సచివాలయ కార్యదర్శులకు అందించారు. ఈ సందర్భంగా ఈమె మాట్లాడుతూ క్రీడాకారుల ప్రతిభను గుర్తించేందుకు ఈక్రీడలు ఎంతగానో ఉపయోగపడతాయన్నారు. గ్రామాలలో యువతను ప్రోత్సహించేందుకు సీఎం జగన్ క్రీడా పోటీలను గ్రామాల వారీగా నిర్వహించటం వల్ల ఎంతో ప్రయోజనం ఉందని అన్నారు. కార్యక్రమంలో ఎంపిడిఓ ఆశీర్వాదం, మండల విస్తరణాధికారి జె.ఎం.రత్నకుమార్, మండల పరిషత్ ఉపాధ్యక్షులు మట్టా సురేష్, వైసీపీ సీనియర్ నాయకుడు ముసునూరు వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

దివ్యాంగులైన విద్యార్థులను ప్రేమతో ఆదరించాలి

విశాలాంధ్ర - లింగపాలెం : విభిన్న ప్రతిభావంతులు ఆత్మస్థైర్యంతో ముందుకు సాగాలని రాష్ట్ర లిడ్ క్యాప్ డైరెక్టర్ సొంగా సందీప్ సూచించారు. అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం సందర్భంగా మండలం లోని ధర్మాజీగూడెం భవిత కేంద్రం వారి ఆధ్వర్యంలో శుక్రవారం దివ్యాంగుల దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిధులుగా పాల్గొన్న సందీప్ మాట్లాడుతూ దివ్యాంగురాలైన వారికి ప్రభుత్వం విద్యా, వైద్యం, ఉపాధికి అధిక ప్రాధాన్యత ఇస్తుందని అన్నారు. ప్రభుత్వం అందజేసే సదుపాయాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. మండల విద్యాశాఖ అధికారి జంగం రవీంద్ర, సందీప్, మలగంపాడు గ్రామ సర్పంచ్ రాజేష్ బాబు చేతుల మీదుగా ట్యాబ్‌లను, ఆటల పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులను అందజేశారు. ఈ సందర్భంగా ఎంఈఓ రవీంద్ర మాట్లాడుతూ ప్రభుత్వం అందజేసిన ఈ ట్యాబ్‌లు విద్యార్థి మేధాశక్తిని పెంపొందించే విధంగా సాఫ్ట్‌వేర్ లోడ్ చేసి ఇవ్వడం జరిగిందని, చూపు లేని వారికి, వినికిడి సమస్య ఉన్న వారికి ఇవి ఉపయోగకరంగా ఉంటాయన్నారు. ప్రతిభావంతుల తల్లిదండ్రులు విద్యార్థికి సదరన్ సర్టిఫికెట్ తప్పనిసరిగా తీసుకోవాలని, దాని ద్వారా ప్రభుత్వం నుంచి ఎన్నో పథకాలు మీకు అందుతాయని తెలిపారు. దివ్యాంగులైన విద్యార్థులను ప్రతీ ఒక్కరూ ప్రేమతో ఆదరించాలన్నారు. కార్యక్రమంలో ములగలంపాడు గ్రామ సర్పంచ్ ఇనుగంటి రాజేష్ బాబు, సిఆర్ఎంటి జి.కుమార్ మంగళం, ఉపాధ్యాయులు కె.కుటుంబరావు, ఎస్.నాగేశ్వర రావు, మాధవరావు, ఐఈఆర్‌టిలు భాగ్యలక్ష్మి, మాణిక్యమ్మ, ప్రత్యేక ఉపాధ్యాయులు టి.సందీప్, ఫిజియోథెరపీ డాక్టర్ శ్రీనాథ్, దివ్యాంగులైన విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

తక్షణమే రైతులు నష్టపరిహారం చెల్లించాలి

విశాలాంధ్ర - అమలాపురం : రాష్ట్రంలో ముఖ్యంగా కోస్తా జిల్లాలలో పెను తుఫాను కారణంగా కురుస్తున్న అతిభారీ వర్షాలవల్ల చేతికందిన పంట పూర్తిగా నష్ట పోయిందని, రైతులందరిని ప్రభుత్వం తగిన నష్టపరిహారం చెల్లించి వెంటనే ఆదుకోవాలని ఆంధ్రప్రదేశ్ "వర్కర్స్ పార్ట్ ఆఫ్ ఇండియా " రాష్ట్ర అధ్యక్షులు దేవాదుల సూర్యనారాయణ మూర్తి ప్రకటనలో ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రజలకు అన్నంపెట్టే రైతు ప్రతి సంవత్సరం ప్రకృతి వైపరీత్యాలవల్ల పంట నష్టపోయి కుదేలవుతున్నాడని, నష్ట పోయిన రైతులను ఆదుకోవడంలో ప్రభుత్వం విఫలమవుతున్నదని ఈ సందర్భంగా దేవాదుల సూర్యనారాయణమూర్తి ప్రభుత్వ వైఫల్యాలను ఎత్తి చూపారు. తుఫాను వల్ల వరిపండించే రైతులే కాక ఇతర పంటలు పండించే రైతులు తమపంట నేలమట్టమై తీవ్ర నష్టానికి గురైందని, ప్రభుత్వ సహాయానికి ఎదురు చూస్తున్నారని, తడిసిన వరి ధాన్యాన్ని కనీస మద్దతు ధరతో ప్రభుత్వం కొనుగోలు చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ముస్కూరి ఏసుబాబు, ముమ్మిడివరపు సత్యనారాయణ, కముజు సుందరరావు, పెదపూడి కృష్ణ, చొల్లంగి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

దీప్తిలో ప్రాంగణ ఎంపికలు

విశాలాంధ్ర - మామిడికుదురు : మామిడికుదురు దీప్తి డిగ్రీ కళాశాల, ప్రభుత్వ 'వికాస' సంస్థ ఆధ్వర్యంలో శుక్రవారం స్థానిక కళాశాలలో నిర్వహించిన ప్రాంగణ ఎంపికల ప్రక్రియకు విశేష స్పందన లభించినట్లు ప్రిన్సిపాల్ డివివి సత్యనారాయణ తెలిపారు. వికాస సంస్థ ప్రతినిధులు జి.రమేష్, రాజా రమేష్, రవితేజ హాజరై ఉద్యోగాలకు మౌఖిక పరీక్షలు నిర్వహించారు. ఈ ప్రక్రియకు ఆయా ప్రాంతాల నుంచి 54 మంది డిగ్రీ అభ్యర్థులు హాజరయ్యారని చెప్పారు. అందులో 29 మంది మౌఖిక పరీక్షల్లో విజయం సాధించి ఉద్యోగాలకు ఎంపికైనట్లు వారు వివరించారు. డెక్కన్ కెమికల్స్ కంపెనీలో ట్రైనీ(ప్రొడక్షన్), కోజెంట్ ఇ సర్వీసెస్లో బిపిఒ, డిక్సాన్, సియోన్ ఇ-హెచ్డబ్ల్యుఎ సుమిత్, ఇసుజు మోటార్స్ కంపెనీల్లో టెక్నీషియన్ ఉద్యోగాలకు ఈ 29 మంది ఎంపికైనట్లు చెప్పారు. వీరికి నెలకు రూ.12,000 నుంచి రూ.20,000 వరకు జీతం + ఇన్సెంటివ్స్, భోజనం, వసతి, రవాణా సౌకర్యం ఆయా ఉద్యోగాలను బట్టి ఉంటుందని నిర్వాహకులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆయా విభాగాల అధిపతులు మోకా రంగారావు, వాసంశెట్టి నాగరాజు, రవికుమార్, బి. సృజన, కోడూరి వెంకటేష్, యర్రంశెట్టి విజయ్ సత్య ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

ఏఐ-ఆధారిత అసెస్‌మెంట్‌ను పరిచయం చేసిన లీడ్

విశాలాంధ్ర-రాజమండ్రి: భారతదేశపు అతిపెద్ద స్కూల్ ఎడ్‌టెక్ కంపెనీ లీడ్, ఈరోజు తన 9,000 కి పైగా పాఠశాలల నెట్‌వర్క్ కోసం ఏఐ-ఆధారిత అసెస్‌మెంట్‌లను ప్రారంభించినట్లు ప్రకటించింది. లీడ్ యొక్క ఏఐ-ఆధారిత మూల్యాంకన కార్యక్రమం భారతదేశంలోని పాఠశాలలతో 11 సంవత్సరాలకు పైగా పని చేయడం ద్వారా పొందిన అకడమిక్ పరిజ్ఞానంపై రూపొందించబడింది, ప్రతి ఉపాధ్యాయుడు తన నిర్దిష్ట తరగతి గది అవసరాలకు సరిపోయే మూల్యాంకనాలను అనుకూలీకరించడానికి మరియు నిర్వహించడానికి వీలు కల్పిస్తుంది. ఆఫ్‌లైన్ ఆధారిత మరియు స్వయంచాలకంగా సమకాలీకరించబడిన, లీడ్ యొక్క ఏఐ -ఆధారిత అసెస్‌మెంట్‌లు ప్రశ్నల రకం, కూర్పు మరియు క్లిష్టత స్థాయి మొదలైన అనుకూలీకరించదగిన ఇన్‌పుట్‌ల ద్వారా అందించబడతాయి, ఉపాధ్యాయులు అవసరమైన విధంగా సమీక్షించడానికి మరియు సవరించడానికి ఈ ఎంపికలు ఉంటాయి. రాబోయే ఐదేళ్లలో 26 మిలియన్ల పాఠశాల విద్యార్థులకు ప్రోపల్సివ్ లెర్నింగ్‌ను తీసుకురావడానికి అంతర్జాతీయంగా బెంచ్‌మార్క్ చేయబడిన బోధనా పద్ధతులతో సరికొత్త సాంకేతికతను మిళితం చేయాలనే లీడ్ యొక్క దృష్టితో ఈ కార్యక్రమం సర్దుబాటు చేయబడింది.

ఎమ్మెల్యేచే చండీహోమం

విశాలాంధ్ర - జగ్గంపేట : ఎమ్మెల్యే జ్యోతుల చంటి బాబు దంపతులచే శుక్రవారం నియోజకవర్గ పార్టీ కార్యాలయంలో చండీ హోమం నిర్వహించారు. కార్తీక మాసంలో హోమం నిర్వహిస్తే నియోజకవర్గ ప్రజలు సుఖ సంతోషాలతో ఉంటారని ఈ హోమం చేపట్టారు. వేద పండితుల మంత్రోచ్చారణలతో తొలుతగా గణపతి పూజ, శాంతి పూజ చేసి హోమం చేశారు. ఈ కార్యక్రమంలో జగ్గంపేట నియోజకవర్గం లోని ప్రతినిధులు, అధికారులు, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

రేపు గ్రాండ్ క్రిస్మస్

విశాలాంధ్ర - గోకవరం : మిచౌంగ్ తుపాను కారణంగా నాలుగో తేదీన జరగవలసిన నియోజకవర్గ గ్రాండ్ క్రిస్మస్ వాయిదా పడిన సంగతి అందరికీ విదితమే.. తుఫాన్ ప్రభావం తగ్గడంతో నియోజవర్గ ఐక్య గ్రాండ్ క్రిస్మస్ ను డిసెంబర్ 10 ఆదివారం రోజున నిర్వహించబడు తుందని జిల్లా పాస్టర్స్ ఫెలోషిప్ ఉపాధ్యక్షుడు ప్రశాంత్ కుమార్(కన్నబాబు) హలోనెన్ తెలిపారు. ఈ కార్యక్రమానికి ఏపీ పెంతెకొస్తు ఫెలోషిప్ అధ్యక్షులు అపోస్టల్ పి జాన్ లాజరస్, ఏపీ పాస్టర్స్ ఫెలోషిప్ అధ్యక్షులు బిషప్ ప్రతాప్ సిన్హా, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు,జగ్గంపేట మాజీ శాసనసభ్యులు జ్యోతుల నెహ్రూ, కాకినాడ జిల్లా అధ్యక్షులు జ్యోతుల నవీన్ కుమార్, కాకినాడ జిల్లా పాస్టర్స్ ఫెలోషిప్ అధ్యక్షులు రెవ.సామ్యూల్ సాగర్, ఏపీ ఏబిసీసీ అధ్యక్షులు రెవ. రైమో జుహాని హలొనెన్, ఏపీ పెంతెకొస్తు సెక్రటరీ బిషప్ మర్రి దానియేలు ముఖ్య అతిథులుగా పాల్గొంటారని ప్రశాంత్ కుమార్ (కన్నబాబు) తెలిపారు. ఈ క్రిస్మస్ కార్యక్రమానికి జగ్గంపేట నియోజకవర్గంలోని నాలుగు మండలాల నుంచి క్రైస్తవ విశ్వాసులు, క్రైస్తవ మిత్రులు అధిక సంఖ్యలో పాల్గొంటారని కన్నబాబు తెలిపారు.

కేంద్ర పథకాలు ప్రజలకు వివరించండి



విశాలాంధ్ర-మొగల్తూరు: కేంద్ర ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి,సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకువెళ్ళాలని సర్పంచ్ పడవల మేరీ సత్యనారాయణ సూచించారు. శుక్రవారం స్థానిక పంచాయతీ కార్యాల యంలో ఏర్పాటు చేసిన వికసిత్ భారత్ సంకల్ప యాత్ర సమావేశంలో ఆమె మాట్లాడారు. ప్రధాని మోది చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజలందరికీ తెలిసేలా విస్తృత ప్రచారం చేయాలన్నారు. ఈసమావేశంలో 'సంకల్ప యాత్ర జిల్లా కన్వీనర్ పులపర్తి వెంకటేశ్వరరావు, నాయకులు కవురు శ్రీనివాస్, పడవల సత్యనారాయణ, తిరుమాని స్వామి, దొంగ రామారావు,పులపర్తి రమేష్, మారంపూడి రాము, కంచర్ల బాబులు, పంచాయతీ కార్యదర్శి జయరాజు వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

18 ఏళ్లు నిండిన ప్రతి ఒక్కరూ ఓటరుగా నమోదు కావాలి

విశాలాంధ్ర-పెదపాడు: 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరు ఓటరుగా నమోదు కావడంతో పాటు రానున్న ఎన్నికలలో ఓటు హక్కును వినియోగించుకోవడం లక్ష్యంగా యువత అవగాహన కలిగి ఉండాలని ఎ.ఈ.ఆర్.ఒ, పెదపాడు తహసీల్దార్ జి. విజయ్ కుమార్ రాజ్ అన్నారు. శుక్రవారం వట్లూరులో గల సర్ సి అర్ అర్ మహిళా కళాశాలలో స్వీప్ పై విద్యార్థినిలకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా విజయకుమార్ రాజు మాట్లాడుతూ 18 సంవత్సరాలు నిండిన యువత ఓటర్ల నమోదు కోసం ప్రత్యేక డ్రైవ్ చేపట్టడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్ ఎన్.వి.డి.వి ప్రసాద్ బాబు, మండల రెవెన్యూ అధికారి బి. గీతిక, వీఆర్వోలు బి. కోటేశ్వరరావు, రాంబాబు, రవికుమార్, శ్రీనివాసరావు, సూపర్వైజర్లు, బి ఎల్ ఓ లు, సి ఆర్ ఆర్ మహిళా కళాశాల ప్రిన్సిపాల్, లెక్చరర్లు, విద్యార్థినిలు పాల్గొన్నారు.

నష్టపోయిన రైతులను ఆదుకోవాలి

విశాలాంధ్ర - చాగల్లు : తుపాను వల్ల నష్టపోయిన రైతాంగాన్ని ప్రభుత్వం వెంటనే ఆదుకోవాలని తూర్పుగోదావరి జిల్లా రైతు సంఘం కన్వీనర్ గారపాటి వెంకటసుబ్బారావు గురువారం ఒక ప్రకటనలో కోరారు. కొవ్వాడ కాలువ గుర్రపు డెక్క తొలగించకపోవడంతో వర్షా కాలం వంతెనల వద్ద అడ్డుపడి పల్లపు ప్రాంతాల పొలాలు మునిగి పలు ప్రాంతాలలో రైతులు నష్టపోతున్నారని ఆయన అన్నారు. డిస్కలరీ పుంత రోడ్డు (లంక పొలం) కాలువ పై ఉన్న వంతెన పల్లంఇరుకుగా ఉండడంతో గుర్రపు డెక్క అడ్డుపడి రైతులుపంట మునిగి నష్టపోతున్నారని వెంటనే కొత్త వంతెన నిర్మాణం చేపట్టాలని ఆయన కోరారు. వర్షం వల్ల ఆకు మడులు మళ్ళీ మునిగిపోయిన రైతులను ప్రభుత్వ వెంటనే విత్తనాలు ఇచ్చి ఆదుకోవాలని ఆయన కోరారు.

తుపాను ప్రభావిత ప్రాంతాలలో ప్రత్యేక కస్టమర్ చర్యలను ప్రారంభించిన టొయోటా కిర్లోస్కర్ మోటర్

విశాలాంధ్ర-కాకినాడ: తమ కస్టమర్-సెంట్రిక్ విధానానికి అనుగుణంగా, టొయోటా కిర్లోస్కర్ మోటర్ (టికేయం) చెన్నై ఆంధ్రప్రదేశ్‌లోని తుఫాను ప్రభావిత ప్రాంతాల్లో (నెల్లూరు, తిరుపతి, ఒంగోలు, విజయవాడ, రాజమండ్రి , కాకినాడ%ఉ%గుంటూరు) ప్రభావితమైన వినియోగదారుల కోసం ప్రత్యేక సహాయక చర్యలను ప్రారంభించింది. టీ కే ఎం దాని డీలర్ భాగస్వాములతో కలిసి ప్రత్యేక అత్యవసర హెల్ప్‌లైన్ నంబర్‌లను ఏర్పాటు చేసింది అవసరమైన కస్టమర్‌లకు తక్షణ సహాయం అందించడానికి ప్రత్యేకంగా సిబ్బందిని ఏర్పాటు చేసింది. అదనంగా, టొయోటా సుషో ఇన్సూరెన్స్ బ్రోకర్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ (టీ టీ ఐ బీ ఐ) వరద పరిస్థితులలో తమ వాహన నిర్వహణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలు మరియు మార్గదర్శకాలకు సంబంధించి వినియోగదారులకు అవసరమైన సమాచారాన్ని తెలియజేయడంలో చురుకుగా పాల్గొంటోంది. ప్రతికూల వాతావరణ పరిస్థితులు ఉన్నప్పటికీ, టీ కే ఎం తన డీలర్ అవుట్‌లెట్‌ల ద్వారా కస్టమర్‌లకు చురుగ్గా సేవలందించడం ద్వారా కార్యాచరణ సామర్థ్యాన్ని కొనసాగించడంలో స్థిరత్వంను ప్రదర్శిస్తుంది. టొయోటా కస్టమర్లు టొయోటా హెల్ప్‌లైన్ డెస్క్ ద్వారా ఏదైనా సహాయం కోసం సంప్రదించవచ్చునని ఆ సంస్థ ప్రతినిధి చెప్పారు.

కొవ్వాడ కాలువకు శాశ్వత పరిష్కారం చూడాలి

విశాలాంధ్ర - గోపాలపురం : కొవ్వాడ కాలువకు శాశ్వత పరిష్కారం దొరికేలా జిల్లా స్థాయి వ్యవసాయ సలహా మండలి సమావేశంలో ముఖ్య అంశంగా చర్చిస్తామని రైతులను ఆదుకునేందుకు కృషి చేస్తామని జిల్లా వ్యవసాయ అధికారి ఎస్. మాధవరావు తెలిపారు. ఇటీవల కురిసిన తుపాను వల్ల ఇంకా ముంపులోనే ఉన్న చిట్యాల, బీమోలు రెవెన్యూలోని పంట పొలాలను కొవ్వూరు ఏడిఏ చంద్రశేఖర్ తో కలిపి శుక్రవారం పర్యటించారు. చిట్యాల లోని వ్యవసాయ మండలి సమావేశంలో రైతులు తమ గోడును వినిపించారు. ఇప్పటికే సుమారు ఐదు రోజులుగా వరి పైరు నీటిలోనే నాన్నతో ఉండడం వల్ల ఇప్పటికే మొలకలు వచ్చాయని వీటిని కోత కోసి కొనుగోలు కేంద్రాలకు అమ్మడం కూడా చాలా కష్టతరం అవుతుందని దీనివల్ల చాలా నష్టపోయామని రైతులు ఏకరువు పెట్టారు. ప్రభుత్వం ఇచ్చేటటువంటి 6000 రూపాయలు వల్ల రైతులకు ఎటువంటి ఉపయోగం ఉండదని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏవో బి. రాజారావు, రైతులు పీతల ప్రసాద్, ముచర్ల రవి తదితరులు పాల్గొన్నారు.

రిలయన్స్ క్విజ్ పోటీలలో వివేకానంద విద్యార్థుల ప్రతిభ

విశాలాంధ్ర - రాజోలు : రిలయన్స్ ధీరుభాయ్ అంబానీ సంస్థ ఆధ్వర్యంలో 8, 9, 10 తరగతి విద్యార్థులకు అమలాపురం సత్యనారాయణ గార్డెన్స్‌లో నిర్వహించిన జిల్లా స్థాయి క్విజ్ పోటీలలో మలికిపురం మండలం విశ్వేశ్వరపురం వివేకానంద విద్యార్థులు కె. శరత్ చంద్ర, పి. హేమంత్ కార్తికలు ప్రతిభ చాటారు. సుమారు పదివేల విలువ గల సైకిళ్లను గెలుపొందారు. ఈ క్విజ్ పోటీల్లో జిల్లా వ్యాప్తంగా 110 పాఠశాలకు చెందిన 600 మంది విద్యార్థులు పాల్గొనగా వీరిరువురు ప్రతిభ చూపి సైకిల్స్ గెలుపొందారు. ఈ సందర్భంగా శుక్రవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో మండల అభివృద్ధి అధికార ముత్యం వీరా స్వామి నాయుడు మరియు మండల విద్యాశాఖాధికారిని విజయలు విద్యార్థులకు పుష్పగుచ్చం అందజేసి అభినందించారు. ఈ సందర్భంగా పాఠశాల కరెస్పాండెంట్ పివివి వరప్రసాద్ మాట్లాడుతూ గత రెండు సంవత్సరాలుగా తమ విద్యార్థులు వివిధ పోటీల్లో ప్రతి చూపి విజేతలుగా నిలుస్తున్నారని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వివిధ పాఠశాల ఉపాధ్యాయులు నక్క రమేష్ బాబు, పిడికె ప్రసాద్, విఆర్ఓ హరికృష్ణ, మండల విద్యాశాఖాధికారి వైవి సత్యనారాయణ, జి సింహ తదితరులు పాల్గొని విద్యార్థులకు అభినందనలు తెలియజేశారు.

అంబరాన్నంటిన ఐక్య క్రిస్మస్ సంబరాలు

విశాలాంధ్ర - పెద్దాపురం : సర్వమానవాళికి మార్గదర్శి క్రీస్తు ఏసు ప్రభువే అని ప్రముఖ వర్తమానికులు రాజమహేంద్రవరం రాక్ చర్చి ఆఫ్ ఇండియా దైవజనులు పి. జాన్ లాజరస్ అన్నారు. స్థానిక లూథరన్ హైస్కూల్ క్రీడా మైదానంలో గురువారం సాయంత్రం పెద్దాపురం మండల ఫాస్టర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఐక్య క్రిస్మస్ ఆరాధన ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండల ఫాస్టర్స్ వెల్ఫేర్ అసోషియేషన్ అధ్యక్షులు నంగిన శామ్యూల్ సుదీప్ అధ్యక్షతన జరిగిన క్రిస్మస్ వేడుకలలో దైవజనులు లాజరస్ మాట్లాడుతూ క్రీస్తు జననం పాపం లేనిదని, పాపక్షమాపణకై దేవుడు ఈ లోకానికి కన్య మరియ గర్భాన జన్మించి అందరికి ఆదర్శప్రాయుడుగా నిలిచారన్నారు. అనంతరం వెల్ఫేర్ అసోషియేషన్ కార్యవర్గం వారిచే భారీ క్రిస్మస్ కేక్ కట్ చేసి వేడుకలను ఘనంగా నిర్వహించారు సంగీత గాయకులు ఆలపించిన క్రైస్తవ భక్తిగీతాలు వీక్షకులను ఎంతగానో ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ కార్యదర్శి జీవి రత్నం, ఉపాధ్యక్షులు నవ జీవనరాజు, కోశాధికారి ఐ ప్రేమరాజు, సహాయ కార్యదర్శి పి ఆనంద్. సహాయ కోశాధికారి బి యోసేపు, కె సత్యానందం, డేవిడ్ రాజు, ఆనందకిషోర్, సామ్యూల్ గ్రిహం, రాజేష్ నోబుల్, రాణి ప్రసాద్ అధిక సంఖ్యలో విశ్వాసులు పాల్గొన్నారు.

బడుగు వర్గాలకు అండగా ఉన్న వంగవీటి రంగా

విశాలాంధ్ర - కొయ్యలగూడెం : బడుగు, బలహీన వర్గాల వారి కోసం దివంగత మాజీ ఎమ్మెల్యే వంగవీటి రంగ అనేక పోరాటాలు కొనసాగించారని పోలవరం నియోజకవర్గ శాసనసభ్యులు తెల్లం బాలరాజు పేర్కొన్నారు. శుక్రవారం కొయ్యలగూడెం పట్టణంలో ఆంధ్ర బ్యాంక్ సమీపంలో కాపు సంఘ నాయకులు వంగవీటి రంగ విగ్రహాన్ని ఏర్పాటు చేశారు. విగ్రహ ఆవిష్కరణను పరింపుడి గ్రామపంచాయతీ సర్పంచ్ ముప్పిడి విజయ కుమారి, తెల్లం బాలరాజు చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ సందర్భంగా బాలరాజు మాట్లాడుతూ వంగవీటి రంగా బడుగు బలహీన వర్గాల వారి కోసం అనేక పోరాటాలు చేసి వారికి అండగా నిలబడ్డారని ఆ ప్రయత్నంలోనే ఆయన ప్రాణాలు కోల్పోయారని అన్నారు. సర్పంచ్ విజయ కుమారి మాట్లాడుతూ విగ్రహం ఏర్పాటు చేసి ఆవిష్కరించడానికి ప్రధాన భూమిక పోషించిన మంచాల వెంకయ్య నాయుడు, మేకల అన్నవరం, చోడి పింది సుబ్రమణ్యం లను ప్రజా ప్రతినిధులు,గ్రామస్తులు అభినందించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ గంజిమల రామారావు, పోలవరం ఎంపీపీ సుంకర వెంకటరెడ్డి, దాసరి విష్ణు, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

వైభవంగా శ్రీ లక్ష్మీ దుర్గ అమ్మవారి వార్షికోత్సవం

విశాలాంధ్ర- కాళ్ళ: సీసలి గ్రామంలో కొలువై ఉన్న శ్రీలక్ష్మీదుర్గ అమ్మవారి ఆలయం వార్షికోత్సవం సందర్భంగా దుర్గామల్లేశ్వరస్వామి కళ్యాణం శుక్రవారం నిర్వహించారు. దీనిలో భాగంగా మాజీ సర్పంచ్ కట్రెడ్డి శ్రీనివాసరావు, విజయలక్ష్మి దంపతులు అమ్మవారికి సారెను గ్రామోత్సవం నిర్వహించి సమర్పించారు. గ్రామానికి చెందిన కాగిత గంగయ్య, వరలక్ష్మి దంపతులచే శాస్త్రోక్తంగా స్వామి,అమ్మవార్లకు కళ్యాణం నిర్వహించారు. అనంతరం అన్నసమారాధన నిర్వహించారు. ఉండి ఎమ్మెల్యే మంతెన రామరాజు అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆయన్ని గ్రామస్తులు ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు, గ్రామ పెద్దలు, ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.